## అనువాద కథ




# ముత్యాలు

మూలం:
సోమర్ సెట్ మామ్

అనువాదం:
భార్గవీ. పి. రావు

## నాకెందుకో గానీ మాక్స్ కెలెడీ అంటే ఇష్టం లేదు.

అతన్ని గురించి సాంతం ఏమీ తెలియకుంటేనే అయిష్టత ఏర్పడిపోయింది. అప్పుడే యుద్ధం ముగిసిన రోజులవి. ఓడల్లో అమితమైన రద్దీ ప్రయాణం చెయ్యాలంటే ఎన్నో అవస్థలు పడవలసి వచ్చేది. ఏజంట్ల మీద ఆధారపడి వాళ్ళు ఏర్పాటు చేసిన ఏదో ఒక ఓడలో, ఎటువంటి కాబిన్‌లోనైనా సర్దుకు పోవడం తప్ప గత్యంతరం ఉండేది కాదు. మనకంటూ ప్రత్యేకమైన కాబిన్ దొరకడం దుర్లభం. అలాంటి ఓ సందర్భంలో రెండు బెర్తులున్న ఒక కాబిన్‌లో నాతోపాటు మాక్స్ కెలెడా పేరుందనగానే ఎంతో నిస్పృహగా దనిపించింది. ఆ తలపే ఊపిరి ఆడనట్లనిపించింది. ఒక అపరిచిత వ్యక్తితో పద్నాలుగు రోజులు ఒకే కాబిన్‌లో గడపడం అంత తేలిక కాదు. (నేను సాన్‌ఫ్రాన్సిస్కో నుండి యాకోహామా వెడుతున్నాను. కానీ అపరిచిత వ్యక్తి ఏ స్మిత్ అయినా బ్రెయిన్ అయినా కాని బావుండును.

నేను ఓడ ఎక్కి కేబిన్ చేరుకునేటప్పటికి మాక్స్ కెలెడా తన సామాన్లన్నీ సర్దేసుకున్నాడు.

అసమానుల వాలకం కూడా నాకు నచ్చలేదు. పెద్ద సైజు పెట్టి, బేడా అన్నిటి మీదా అవసరానికి మించినన్ని లేబిల్స్ వచ్చేట్టుగా అనిపించింది. తన టాయిలెట్ సావ్పటినీ బయటకు తీసి అద్దం దగ్గర అమర్చేసుకున్నాడు. గెడ్డ గీసుకొనే సామాన్లు, తలకు రాసుకొనే క్రీము, సెంట్ సీసా, బ్రెష్, దువ్వెన, అన్నీ ఖరీదైనవే ! అవి అతని ఆడంబరాన్ని ఎలుగెత్తి చాటుతున్నట్టుగా అనిపించింది. నా కెందుకో కెలిడా అభిరుచులు నచ్చలేదు. కేబిన్ నుండి బయటకొచ్చి స్మోకింగ్ రూంలో కూచుని పేక ముక్కలు బయటకు తీసి పేషెన్స్ ఆడటం మొదలెట్టాను. అంతలో ఎవరో వ్యక్తి నా దగ్గరకు వచ్చి మీ పేరు ఫలానా కదా అని పలకరించాడు.

నేను మిస్టర్ కెలెడా అని పళ్ళన్నీ బయట పెట్టి నవ్వుతూ నా పక్కన కూచున్నాడు.

అలాగా, మనం కేబిన్ షేర్ చేసుకుంటున్నాం కదూ అన్నాడు.

అదృష్టవశాత్తు ప్రయాణంలో మనకెటువంటి తోడు లభిస్తుందో మనం ఊహించలేం కదూ ? మీరు ఇంగ్లీషువారని తెలిసే టప్పటికి నాకు అమిత సంతోషం వేసింది నాకెప్పుడూ ఇంగ్లీషు వాళ్ళంతా కలిసి ఉండాలనిపిస్తుంది. నేనేం చెప్పదలుచుకున్నానో మీకు అర్థమయిందనుకొంటాను.

నేను కళ్ళెత్తి చూసి మీరు ఇంగ్లీషు వారా అన్నాను. ఏం నన్ను చూస్తే అమెరికన్‌లా కనిపిస్తున్నానా? నేను చూబిస్తున్నట్టుగా జేబులోంచి పాస్ పోర్టు తీసి నా మొహానికి దగ్గరగా ఊపాడు.

జార్జి ప్రభువు పాలనలో ఇంగ్లండులో చాలామంది పిచ్చివాళ్ళు ఉండేవారు. అందులో ఇతనొకడయి ఉండాలి. మిస్టర్ కెలెడా కొంచెం పొట్టిగా లావుగా ఉండేవాడు. రంగు కూడా నలుపే కాని పొడవాటి ముక్కు, పెద్దగా అనిపించే అతని కళ్ళు అతని ముఖానికి ఒక విధమైన చురుకుతనం కలిగించింది. అతని మాటల్ని హావ భావాల్ని చూస్తే ఇంగ్లీషు వాడిలా అనిపించడు. ఎందుకో అతని పాస్‌పోర్టుని ఇంకొంచెం పరీక్షగా చూడవలసిందనిపించింది.

మీరేం తీసుకుంటారు అని అడిగాడు కెలెడా. అతని వంక కొంచెం అనుమానంగా చూశాను. ప్రొహిబిషన్ గట్టిగా అమలు పరచడం వల్లేమో ఓడంతా డ్రైగా ఉంది. నాకు తాగాలని గట్టిగా అనిపించలేదు. అతను నన్నుచూసి తత్వవేత్తలా నవ్వాడు. విస్కీ సోడాతో కలిపి తీసుకుంటారా? లేక డ్రైమార్టీనియా మీరు చెప్పడవే ఆలస్యం అంటూ రెండు జేబుల్లోంచి రెండు సీసాలు తీసి టేబుల్‌పైన పెట్టారు. స్టూవర్ట్‌ను పిలిచి గ్లాసులు, ఐసుముక్కలు తెప్పించాడు.

ఒక గుక్క తాగీ మీరు కలిపిన కాక్‌టైల్ చాలా బాగుంది అన్నాను.

నా దగ్గర ఇంకా స్టాకు ఉంది. ఈ ఓడలో మీ వాళ్ళెవరైనా ప్రయాణం చేస్తుంటే చెప్పండి. మీ ఫ్రెండు కెలెడా దగ్గర అన్ని రకాల లిక్కర్లూ ఉన్నాయని.

మాక్స్ కెలెలెడా మాటకారి. అస్తమానం న్యూయార్కు గురించీ, శాన్‌ఫ్రాన్సిస్కో గురించీ మాట్లాడేవాడు. నాటకాలనీ సినిమాలనీ, రాజకీయాల్ని విమర్శించే వాడు. దేశభక్తి మాత్రం అందరికంటే ఓ పిసరంత ఎక్కువే అనిపించేది. అయినా అతనంటే నాకెందుకో అంతమంచి అభిప్రాయం కలగలేదు. నన్నెంతో ఎదిగున్నవాడిలా నా పేరు ముందు మిస్టర్ అని కూడా కలపకుండా పిలిచేవాడు నేదో పెద్దవాణ్ణనీ గొప్పవాణ్ణనీ కాదుగానీ నాకెందుకో అతని ధోరణి నచ్చలేదు. అతనితో ఏదో కాసేపు మాట్లాడాననిపించింది. మళ్ళీ పేకన్ను ఆడుకోసాగాను.

ఈ మూడు మీద నాలుగెయ్యండి అన్నాడు కెలెడా. పేకన్ను ఆడేటప్పుడు ఏవరైనా కల్పించుకొని ఆట పాడు చేస్తే చిర్రెత్తుకొస్తుంది.

చూశారా ముక్కలు ఎలా కలిశాయో! ఆ పది మీద జాక్‌పెట్టండి అని గట్టిగా అన్నాడు.

నా మనసులో కోపాన్ని నొక్కిపట్టి ఆటయిందనిపించాను. నా చేతిలోని ముక్కలు లాక్కొని మీకు పేక ముక్కల్తో ట్రిక్కులు చేయటం వచ్చా? అన్నాడు. నాకు అలాటి గమ్మత్తులు ఇష్టం ఉండవు అన్నాను నిర్దాక్షిణ్యంగా

సరే ఇదొక్కటీ చూడండి అంటూ ఒకదాని తరువాత ఒకటి మూడు ట్రిక్కులు చూపించాడు. నేనక్కడనుంచీ జారుకునే ప్రయత్నంలో డయినింగు రూంలోకెళ్ళి భోజనానికి టేబులు రిజర్వు చేస్తానని లేచాను.

నేనప్పుడే చేసేసాను. మనమొకే కాబిన్‌లో ఉన్నాం కదా టేబుల్ కూడా ఒకటే అయితే బాగుంటుందని అప్పుడే రిజర్వు చేసేసాను అన్నాడు ఉత్సాహంగా.

నాకు మాక్స్ కెలెడాను ఎలా తప్పించుకు తిరగాలో అంతుబట్టలేదు. అతను నాతో క్యాబినులోనే కాకుండా మూడు పూటలూ నాతోనే భోంచేసేవాడు. ఓడలో నేనెటు వెళ్ళినా నాతోనే వచ్చేవాడు. అతన్ని నేను ఇష్టపడడం లేదని అతనికెందుకు అర్థం కావట్లేదు. మనింటికొచ్చిన అతిథి అయితే ఏదో తిప్పలు పడి బయటికి పంపి తయిపేసుకోవచ్చు. కానీ ఇది అలా కాదు. ఇది ఓడ అయినా అతను నాతోటే కాదు. అందరితోనూ కలిసిమెలిసిగా ఉండేవాడు. అందరు ప్రయాణీకులతో పరిచయం చెసుకొని డబ్బులు కలక్టు చేసి చిన్నచిన్న ఆటల పోటీలు పెట్టడం, నెగ్గిన వాళ్ళకీ బహుమతులివ్వడం ఆక్షన్లు, గోల్ఫ మాచ్‌లూ, పిల్లలకు ఫ్యాన్సీ డ్రస్సులూ సాయంత్రం పూట పాటకచేరీలు ఒకటేమిటి ఎక్కడ చూసినా తనే ఉండి అన్నిట్లోనూ వేలు పెట్టేవాడు. అందరూ అతన్ని తప్పించుకుని తిరిగేవారు. ఎవరో అతనికి 'మిస్టర్ నో - ఆల్' అని ముద్దుపేరు పెట్టారు. కొందరు అతన్ని అదే పేరుతో పిలవడం మొదలు పెట్టారు. కాని దాన్ని అతడు. అవమానంగా భావించలేదు. అభినందనలా అందుకున్నాడు. కానీ భోజనాలపుడు మాత్రం అతన్ని భరించడం కొంచెం కష్టం అయ్యేది. ఓ గంట సేపు అందర్నీ ఊదరబెట్టేసేవాడు. గట్టిగా మాట్లాడుతూ, నవ్వుతూ జోకులేస్తూ, చిన్న విషయాల మీద పెద్ద వాదనలు పెంచేసేవాడు. అన్ని విషయాల్లో అందరికంటే అతనికే ఎక్కువగా తెలుసన్నట్టు మాట్లాడేవాడు. ఏ విషయాన్ని అక్కడికక్కడ వదిలేసేవాడు కాదు. జీళ్ళపాకంలా లాగిలాగి అందరూ ఆ విషయాన్ని తనదృష్టి కోణంతోనే చూడాలనేవాడు. తను తప్పుగా వాదిస్తున్నానేమో అన్న భావనే అతనికెప్పుడూ వచ్చినట్టు లేదు. కానీ నిజానికి అతనికి చాలా మంచి



సునీత రావులపల్లి కథ 'జాలి'
వచ్చే సంచికలో

విషయాలు తెలుసు.

ఆ రోజు అందరం డాక్టరుగారి టేబిలు దగ్గర కూర్చున్నాం. ఏజన్టర్ కెలెడా ఏదో చెప్తున్నారు. డాక్టరుగారు బద్ధకంగా వింటున్నారు. నేను అసలు పట్టించుకోలేదు. కానీ అక్కడున్న వాళ్ళలో రామ్ సే కూడా ఉన్నాడు. అతనికి కెలెడా మొండిగా వాదించడం నచ్చలేదు. అన్నీ తెలుసుననే అతని అహంభావాన్ని ఖండిస్తూ మాటలు పెంచాడు.

రామ్‌సెకు అమెరికన్ కన్సలర్ సర్వీసులో ఉద్యోగం. కోచ్‌లో అతనికి పోస్టింగ్ రావడంవల్ల అతని భార్యను ఏడాదిపాటు న్యూయార్కులోనే ఉంచాడు. ఇప్పుడు సెలవు పెట్టి తన భార్యను తీసుకు వెళ్తున్నాడు. రామ్‌సే పొడుగ్గా భారీగా రెడీమేడ్ దుస్తుల్లో పిటపిటలాడుతూ ఉంటాడు. అతని భార్య మంచి అందగత్తె. చక్కగా చమత్కారంగా మాట్లాడేది. రామ్ సే పెద్ద జీతగాడు కాదు. అందుకని ఆమె ఉన్నంతలోనె సింపుల్‌గా, ఒద్దికగా డ్రస్ చేసుకునేది. ఆమెలో అందరి ఆడవాళ్ళలో లేని ప్రత్యేకతేదో ఉంది. అందుకే ఆమె నా దృష్టి నాకగర్షించింది. కోటు మీద పెట్టుకున్న పువ్వులా ఆమె అందం కొట్టొచ్చినట్టు కనబడేది.

ఒకరోజు సాయంత్రం అందరం కూచుని కబుర్లు చెప్పుకుంటూండగా మాటలు ఎందుకో ముత్యాల మీదకు దొర్లాయి. ఆరోజు పేపర్లో జపనీస్ వాళ్ళు తయారు చేస్తున్న నకిలీ ముత్యాలను గురించిన వార్త మంచి ముత్యాల విలువను తగ్గిస్తుందేమోనని డాక్టరుగారు తన అభిప్రాయం వ్యక్తం చేసారు. వెంటనే కెలెడా అందుకుని ముత్యాలను గురించిన తన విజ్ఞానాన్నంతా మాపై కుమ్మరించాడు. రామ్ సేకు ముత్యాల గురించి అంతగా తెలిసినట్టు లేదు కానీ కెలెడాను ఊరికే పోనివ్వకూడదనుకున్నాడు. మరో ఐదు నిమిషాల్లో మాటలు పెరిగి పెద్ద వివాదంగా తయారయింది. కెలెడా ఎప్పుడూ గట్టిగా వాదించడం మా కలవాటే కానీ ఈసారి మరీ గొంతు పెంచి బల్ల గుద్ది:.

నేనేం మాట్లాడుతున్నానో క్షుణ్ణంగా తేలుసుకునే మాట్లాడుతున్నాను. నేను ముత్యాలు వ్యాపారంలో ఎన్నో ఏళ్ళ అనుభవం ఉన్న వాణ్ణి ఇపుడు కూడా అదే పని మీద జపాన్ వెడుతున్నాను. నాకు ముత్యాల గురించి బాగా తేలుసు నాకు తేలీని విషయాలేవన్నావుంటే అవి పనికి రాని విషయాలని గట్టి గా చెప్పగలను – అన్నాడు.

అతను ముత్యాలవర్తకుడని మాకందరికీ అప్పడే తేలిసింది. ఆ విషయం అతనింతవరకూ ఎప్పుడూ బయట పెట్ట లేదు. ఏదో పనిమీద జపాన్ వేడుతున్నట్టుగా మాత్రం చూచాయగా చెపినట్టు గుర్తు కెలెడా మాటలు ఆపి మా వంక గర్వంగా చూసాడు.

జపాను వాళ్ళు ఎంత తలక్రిందులైనా మంచి ముత్యాల లాంటి నకిలీ ముత్యాలు తయారు చేయు తీరు నాలాటి వాళ్ళు నకిలీ ముత్యాల్ని ఒక్క చూపుతో పోల్చుకోగలరు. అంటూ రామ్ సే భార్య తీసుకున్న ముత్యాల దండను చూపించి వీటిని చూడండి. ఎన్నేళ్ళయినా వీటి విలువ తరగదు. అన్నాడు.

మిసెస్ రామ్‌సే చిన్నగా నవ్వి తన ముత్యాల్ని

డ్రస్ లోపలికి వేసుకుంది. అంతలో ఆమె భర్త ముందుకు వంగి మమ్మల్ని చూసి నవ్వుతూ కెలిడాతో అన్నాడు.–

ఈ ముత్యాల దండ అందంగా ఉందికదూ ? చాలా బావుంది. నేను చూడగానే పోల్చుకున్నాను. అవి చాలా మంచి ముత్యాలని.

నేపు కొనలేదు. కానీ ఈ దండ ఖరీదెంతో చెప్పగలరా అన్నాడు రామ్‌సే

మా చేతులు మారేటప్పుడు వీటిధర 15 వేం డాలరన్లు ఉంటుంది కానీ మీరు ఫిఫ్త్ అవెన్యూలోని పెద్ద షాపులో కొనేటప్పటికి ముప్ఫైవేల డాలర్లదాకా ఉంటుంది.

రామ్‌సే సీరియస్‌గా నవ్వాడు.

నేను దీని ఖరీదు చెప్తే ఆశ్చర్యపోతారేమో. దీని ఖరీదు 18 డాలర్లు మాత్రమే. మేము బయలు దేరటానికి ఒకరోజు ముందు నా భార్య దాన్ని న్యూయార్క్‌లోని ఒక డిపార్ట్‌మెంటు స్టోర్‌లో కొంది అన్నాడు.

కెలిడా మొహం ఎర్రబడింది.

అబద్ధం ఇవి మంచి ముత్యాలు. చాలా ఖరీదైనవే కాదు అరుదైనవి కూడా అని గట్టిగా చెప్పగలను అన్నాడు.

పందెం కాస్తారా? ఇవి ఇమిటేషనువి అని నేను వంద డాలర్ల పందెం కాస్తాను అన్నాడు రామ్ సే. ఇద్దరూ సరే సరే అనుకున్నారు.

రామ్‌సే భార్య గొంతు తగ్గించి మెల్లిగా ఎల్‌మర్ ఎందుకీ సంతకాలు, పట్టింపులు ? – అంది.

నీ కెందుకు ఊర్కో. తెరగా వంద డాలర్లు వస్తూంటే వదులుకునేంత తెలివితక్కువ వెధవ ననుకున్నావా ? నన్ను ?

"కానీ ఇప్పుడు నిజం ఎట్లా నిరూపించడం ? అతనవునంటే నేను కాదంటే సరిపోతుందా "

"ఏదీ ఒకసారి ఆ దండ ఇలా తీసి ఇవ్వండి. అది నకిలీది అవునోకాదో తేల్చేస్తాను. నాకు వంద డాలర్లు పెద్దలెక్కలోనిది కాదు." అన్నాడు కెలిడా.

"తీసి ఇవ్వవోయ్. ఆ పెద్ద మనిషి ఎంత సేపు ఎలాగేనా పరీక్షించుకోనీ"

"మిసెస్ రామ్‌సే కొద్దిగా తటపటాయించింది. కొక్కెం పట్టుకుని ఇది సరిగ్గా రావడంలేదు. అంది. నా కెందుకో పరిస్థితి విషమిస్తోందనిపించింది. అయినా నే నేమీ మాటలు కలపక ఊరుకున్నాను.

రామ్‌సే లేచి – "నన్ను తియ్యనీ" అన్నాడు.

దండను అందుకొని మిస్టర్ కెలిడా తన జేబులోంచి భూతద్దం బయటకు తీసి ఆ ముత్యాల్ని పరీక్షగా చూసాడు. అతని ముఖం ఒక్కసారి విజయ గర్వంతో వెలిగినట్లనిపించింది. ఆ దండను వాళ్ళ కందిస్తూ ఏదో చెప్పబోయాడు అంతలో అతని దృష్టి రామ్‌సే భార్య మీదకు మళ్ళింది. ఆమె మొహం తెల్లగా పాలిపోయింది. కళ్ళలో భయం తొణికిసలాడు తుండగా జాలిగా కెలిడానే చూస్తోంది. ఆ కళ్ళలో ఓ అభ్యర్థన అంత తేటతెల్లగా [illegible] అది [illegible] కాదు.

మిస్టర్ కెలిడా [illegible] తన మాటలు ఆపేశాడు.

"నాదే పొరపాటు!" ఇవి చాలా నేర్పుగా చేయబడ్డ నకిలీ ముత్యాలు. భూతద్దంలోంచి చూసేవరకు నాకు తెలీలేదు. ఇది 18 డాలర్లకంటే ఖరీదు చేయదు." అంటూ తన పాకెట్‌లోంచి వంద డాలర్ల నోటు తీసి మాట్లాడకుండా రామ్‌సేకి అందించాడు. అతని చేయందుకో వణికింది.

"ఈసారి పందెం కాసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పాఠం నేర్చుకున్నారు కదా" అన్నాడు రామ్‌సే. మిసెస్ రామ్‌సే తలనొప్పి సాకుతో అక్కడ్నుంచి వెళ్ళిపోయింది.

సాయంత్రానికల్లా ఈ సంఘటన ఓడలోని వారికంతా తెలిసిపోయింది. మిస్టర్. నో–ఆల్ పందెం ఓడిపోయాడన్నది. అందరికీ గమ్మత్తుగా అనిపించిన వార్త.

మరునటిరోజు ఉదయం నేను లేచి గెడ్డం గీసుకుంటున్నాను. మిస్టర్ కెలిడా మేలుకొని మంచం మీదే సిగరెట్టు తాగుతూ పడుకున్నాడు. అంతలో తలుపుదగ్గరేదో చప్పుడయింది. తలుపు సందులోంచి ఎవరో ఒక కవరు లోపలికి తోశారు నేను తలుపు తీసి తొంగి చూశాను కానీ ఎవరూ కనిపించలేదు. నేను ఆ కవరు అందుకొని చూశాను. దానిపైన కెలిడా పేరు ఉంది. అతనికిచ్చాను.

ఎవరి దగ్గర్నుంచీ అని తెరిచి ఇదా ? అన్నాడు. ఆ కవరు నుండీ అతడు బయటకు తీసింది ఉత్తరం కాదు వంద డాలర్ల నోటు. అతని మొహం మరోసారి ఎర్రబడింది. నా వంక చూసి కవరు చింపేసి ఆ వంద డాలర్లనీ పర్సులో పెట్టుకున్నాడు. చింపిన ఆ కవరు ముక్కలు నా చేతికిస్తూ ఏమీ అనుకోకుండా వీటిని అలా పోర్టు హోలులో తోసెయ్యండి అన్నాడు.


ఏమిటి సంగతన్నట్టుగా అతనివైపు చూశాడు.

అందరిముందూ వెధవనిపించుకోవడం ఎవరికీ ఇష్టం ఉండదు అన్నాడు.

"ఆ ముత్యాలు నకిలీవి . కావా ? మంచి ముత్యాలా" నాకే అందమైన భార్య ఉంటే నేను న్యూయార్క్‌లో ఉంటూ ఆమెను కోబ్‌లో ఏడాదిపాటు ఉంచేవాణ్ణికాదు -- అన్నాడు.

అప్పుడు మాత్రం నాకెందుకో కెలిడా అంటే అయిష్టత కలగలేదు జాగ్రత్తగా వంద డాలర్లను దాచుకొంటున్న కెలిడా వంక చూస్తూ వుండిపోయాను.

## జ్యోతిష ఫలితాలు - ౬




మీకన్నా బలవంతులతో కలహం పనికిరాదు.